మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గురువారం THURSDAY 24.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+8 Pages: 12+8 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 319 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

గురువారం, సూర్యోదయం: 5-54, సూర్యాస్తమయం: 6-34. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి పగలు 2-32 వరకు. నక్షత్రం: శతభిషం ఉదయం 10-49 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-41 నుంచి సాయంత్రం 6-09 వరకు. రాహుకాలం: పగలు 1-49 నుంచి పగలు 3-23 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-07 నుంచి ఉదయం 10-58 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: రాత్రి 1-31 నుంచి రాత్రి 3-00 వరకు.


## నిప్పుల కొలిమి

- రాష్ట్రమంతా 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- ఉత్తర తెలంగాణలో 44 డిగ్రీలపైనే నమోదు
- 10 జిల్లాలకు రెడ్, 23 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

› 2



25 BRS కౌంట్‌డౌన్ 3



ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను బుధవారం వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో కలిసి పరిశీలిస్తున్న కేటీఆర్

# కేసీఆర్ మాటే గుండె ధైర్యం

## గులాబీ జెండానే తెలంగాణకు భరోసా: కేటీఆర్

- ఆయన ప్రసంగం వినేందుకు ప్రజల ఆరాటం
- మహాసభకు స్వచ్ఛందంగా వస్తమంటున్నరు
- జనతా గ్యారేజీ తరహాలో తెలంగాణ భవన్
- చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ నిర్వహిస్తం
- 60 లక్షల గులాబీ దండుకు ఇదే నా ప్రార్థన
- అందరం బయలుదేరి మహాసభకు తరలాలె
- కాంగ్రెస్ సర్కారు కరెంటు మీద నమ్మకం లేకనే మహాసభకు 200 జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎల్కతుర్తిలో మహాసభ ఏర్పాట్ల పరిశీలన

"కేసీఆర్ మాట వినాలని.. ఆయన మాట వింటే గుండె నిండా ధైర్యం వస్తదని ప్రజలు చెప్తున్నరు. కేసీఆర్ మాటలు వింటే కాంగ్రెస్ అరాచక పాలన అంతమవుతదనే భరోసా కలుగుతదంటున్నరు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మేమొస్తమంటే మేమొస్తమని ప్రతి నియోజకవవర్గం నుంచీ స్వచ్ఛందంగా కదులుతున్నరు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా.. రాష్ట్రంలో ఏ వర్గం వారికి కష్టమొచ్చినా అందరూ తెలంగాణ భవన్‌వైపే వస్తున్నరు. -కేటీఆర్"

వరంగల్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ స్థాపించిన బీఆర్‌ఎస్ పార్టీ అన్ని సందర్భాల్లోనూ తెలంగాణ ప్రజల గుండె ధైర్యంగా ఉంటున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి ఏ ఇబ్బంది వచ్చినా, ఏ కష్టం వచ్చినా వెంటనే తెలంగాణ భవన్‌కు వస్తున్నారని, వారికి తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీలాగా ఉంటున్నదని చెప్పారు. 14 ఏండ్లు రాష్ట్ర సాధన ఉద్యమ పార్టీగా, పదేండ్లు అధికార పార్టీగా, 16 నెలలుగా ప్రతిపక్ష పార్టీగా.. ప్రజలు ఏ బాధ్యతను ఇస్తే ఆ బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తూ తెలంగాణ ప్రజల గొంతుకగా బీఆర్‌ఎస్ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నదని వివరించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం మండుటెండలో పరిశీలించారు. రజతోత్సవ మహాసభ ప్రాంగణం, వేదిక, పార్కింగ్, వైద్యసేవలు, తాగునీరు, ఇతర అన్ని వసతుల పనులను పర్యవేక్షించారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా › 2వ పేజీలో

### ఆర్టీసీ కార్మికులారా.. రజతోత్సవ సభకు కదలండి!

- బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ సాధ్యమైంది
- కష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకున్నది కేసీఆరే
- సంస్థ చరిత్రలోనే 44 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత ముమ్మాటికీ ఆయనదే
- బూటకపు మాటలతోనే కాంగ్రెస్ పబ్బం
- ఆర్టీసీ జేఏసీ నాయకుడు థామస్‌రెడ్డి

› 5



పహల్గాంలో ఉగ్రదాడి మృతులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కేటీఆర్

# ముష్కర మూక ఇదే!

## దాడులకు సూత్రధారి లష్కరే కమాండర్ సైఫుల్లా కసూరీ

- ఫొటోలు, ఊహాచిత్రాలు విడుదల
- వారం ముందు పహల్గాంలో రెక్కీ
- యురి సెక్టార్‌లో చొరబాటుకు ఇద్దరు ఉగ్రవాదుల యత్నం
- మట్టుబెట్టిన భద్రతా బలగాలు
- కాసేపటికే కుల్గాంలో ఎన్‌కౌంటర్..
- టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదిని చుట్టుముట్టిన జవాన్లు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: జమ్ము కశ్మీరులోని పహల్గాంలో మంగళవారం పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదుల ఫొటోలు, ఊహాచిత్రాలను దర్యాప్తు సంస్థలు బుధవారం విడుదల చేశాయి. ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు అసువులు బాయగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజీ, సులేమాన్ షా, అబుతల్హాగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. వీరంతా నిషిద్ధ ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా అనుబంధ గ్రూపు రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యులని తెలుస్తున్నది. సైనిక దుస్తులు, కుర్తా పైజామాలు ధరించి వచ్చిన ఐదారుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్టు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. మంగళవారం మధ్యాహ్నం బైసరాన్ పచ్చిక బయలుకు చేరువలో ఉన్న దట్టమైన పైన్ అడవుల్లో నుంచి అకస్మాత్తుగా వచ్చిన ఉగ్రవాదులు ఏకే 47 రైఫిల్స్‌తో పర్యాటకులపై కాల్పులు జరిపి వచ్చిన మార్గంలోనే తప్పించుకు పారిపోయారు. దాడికి కొన్ని రోజుల ముందే ఈ గ్రూపుసహా పలువురు పాకిస్థానీ ఉగ్రవాదులు కశ్మీరులోకి చొరబడినట్టు నిఘా వర్గాలు వెల్లడించాయి.

### సూత్రధారి సైఫుల్లా

పహల్గాం ఉగ్రదాడి జరిపింది తామేనంటూ నిషిద్ధ లష్కరే తాయిబా అనుబంధ గ్రూపు ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీఆర్‌ఎఫ్) ప్రకటించిన నేపథ్యంలో లష్కరే తాయిబా ముఖ్య నాయకుడు సైఫుల్లా కసూరీ ఈ దాడికి సూత్రధారిగా వ్యవహరించినట్టు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. టీఆర్‌ఎఫ్ గ్రూపునకు ఆసిఫ్ ఫౌజీ నాయకుడిగా ఉన్నట్టు వారు చెప్పారు. జమ్ము కశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర › IIవ పేజీలో

### ప్రాణాలను పణంగాపెట్టి..



- పర్యాటకులను కాపాడిన ముస్లిం పోనీ రైడర్ › II
- ఉగ్రవాదులకు ఎదురెళ్లి తుపాకీ లాక్కునే యత్నం
- ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన సయ్యద్



సూత్రధారి సైఫుల్లా కసూరీ

### పాకిస్థానీయులకు దేశంలోకి ప్రవేశం నిషేధం

**దేశంలోని పాక్ పౌరులు 48 గంటల్లో వెళ్లిపోవాలి**

- భారత్-పాక్ సింధూ జలాల ఒప్పందం నిలిపివేత
- ఇరుదేశాల అటారీ- వాఘా సరిహద్దు మూసివేత
- భారత్ నుంచి దౌత్య సలహాదారుల బహిష్కరణ
- పాక్ హైకమిషన్లలో సిబ్బంది సంఖ్య 30కి కుదింపు
- పహల్గాం దాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలు

కేంద్ర క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు › II

# ఫార్మాను చెరబట్టి.. ఫ్యూచర్‌ను చూపెట్టి!

## న్యాయస్థానానికిచ్చిన హామీకి చెల్లుచీటి

- ఎన్నికల ముందో మాట... కుర్చీ ఎక్కగానే ఇంకో బాట
- ఫార్మా సిటీ భూములను దానికే వినియోగిస్తామన్న సర్కారు
- హైకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం హామీ
- ఆ భూముల్లోనే ఫ్యూచర్ సిటీకి క్యాబినెట్ ఆమోదం
- సాగర్-శ్రీశైలం హైవేల మధ్య ఫోర్త్ సిటీకి మాస్టర్ ప్లాన్
- దీని పరిధిలోనే 19,333 ఎకరాల ఫార్మా భూములు
- ఫ్యూచర్ సిటీలోనే కంపెనీలకు భూ కేటాయింపులు
- 17 నెలలుగా ఒక్క ఎకరాన్నీ సేకరించని ప్రభుత్వం
- కొత్త సిటీలకు, కంపెనీలకు భూమి ఎక్కడి నుంచి తెస్తారు?
- సాక్షాత్తు హైకోర్టుకే రాష్ట్ర సర్కారు తప్పుడు సమాచారం

"కేసీఆర్ ప్రభుత్వంలో ఫార్మా సిటీ కోసం సేకరించిన భూములను అందుకోసమే వినియోగిస్తం. ఫార్మా సిటీని రద్దు చేస్తామని ఎలాంటి ఆదేశాలివ్వలేదు. రైతులు కేవలం వార్తా పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఫార్మా సిటీ రద్దయినట్టుగా చెప్తున్నరు. ఫార్మా సిటీని రద్దు చేసేందుకు ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నారనేది.. భూమిని సేకరించిన ఉద్దేశం అక్కడ నెరవేరడం లేదనేది వదంతులు మాత్రమే. మేడిపల్లిలో ఫార్మా సిటీని ఏర్పాటు చేస్తున్నం."

- నిరుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి హోదాలో నవీన్ మిట్టల్ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానానికి ఇచ్చిన అఫిడవిట్ సారాంశమిది.

"చరిత్రలో హైదరాబాద్ మహానగరం మూడు నగరాలుగా ఏర్పడితే.. బేగరి కంచె కేంద్రంగా మేం నాలుగో నగరాన్ని సృష్టిస్తున్నం. అదే ఫోర్త్ సిటీ! దాన్ని ఫ్యూచర్ సిటీ అని కూడా అంటరు. ఏఐ సిటీ.. స్పోర్ట్స్ సిటీ.. ఐఐహెచ్‌టీ.. జూపార్కు.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు.. రేస్ క్లబ్ ఏర్పాటు చేయనున్నం. జపాన్‌కు చెందిన మారుబేని కంపెనీ, సింగపూర్‌కు చెందిన ఎస్టీ టెలి మీడియా గ్లోబల్ డాటా సెంటర్స్ ఇండియా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చినయి. వాటికి ఫ్యూచర్ సిటీలో భూములు కేటాయిస్తం."

బేగరి కంచ వేదికగా సీఎం రేవంత్‌తో పాటు పలు సందర్భాల్లో ఇతర మంత్రులు కూడా చేసిన ప్రకటనలివి. › 6



ఫార్మా గ్రామాల్లో పర్యటించి వివరాలు తెలుసుకుంటున్న జాతీయ సంఘాల నాయకులు

### ఫ్యూచర్‌సిటీ పేరుతో కాంగ్రెస్ మోసం

- ఫార్మా భూముల్ని వాడటం చట్టవిరుద్ధం › 6
- ఆ భూములతో ప్రభుత్వం రియల్ దందా
- రైతు భూములను గుంజుకోవడం అభివృద్ధా?
- ఎన్నికల్లో చెప్పిందొకటి, నేడు చేస్తున్నదొకటి
- రేవంత్‌రెడ్డి సర్కారుపై జాతీయ సంఘాల ప్రతినిధులు, నిజనిర్ధారణ కమిటీ సభ్యుల ఫైర్
- ఫార్మా రైతులతో మాట్లాడిన పర్యావరణవేత్తలు
- ఫెన్సింగ్ వేసిన రైతుల భూముల పరిశీలన

### అప్పులబాధతో రైతు ఆత్మహత్యాయత్నం

- 100కు డయల్ చేసిన కుటుంబ సభ్యులు › 2
- రైతుకు పోలీసుల కౌన్సెలింగ్.. కుటుంబసభ్యులకు అప్పగింత


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 120 | 206 |
| ₹ 60 | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply. Issued in the interest of consumers


### వడ్లు కొనాలని రోడ్డెక్కిన రైతులు



ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, కాంటా వేసిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు అడ్డంగా పెట్టి బైఠాయించారు. మిల్లుల్లో అన్‌లోడింగ్ సమస్యతో లారీలు నాలుగైదు రోజులుగా అక్కడే ఉంటున్నాయని, లారీలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. - పోతంగల్

### పరిహారానికి పైసల్లేవంటూనే.. ప్రచారానికి 28 కోట్ల దుబారా!

- రైతులకు పరిహారం ఇచ్చేందుకు సర్కారు ససేమిరా
- అకాల వర్షాలతో 30 వేల ఎకరాల్లో పంట నష్టం
- ఎకరానికి రూ.10 వేలు ఇస్తామన్న ప్రభుత్వం
- నెల గడిచినా పైసా ఇవ్వని రేవంత్‌రెడ్డి సర్కారు
- చేయని రుణమాఫీ, ఇవ్వని రైతుభరోసాపై ఊరూరా ప్రచారానికి దిగిన ప్రభుత్వం
- ఫ్లెక్సీల ఏర్పాటుకు రూ.28 కోట్లు విడుదల
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రైతుల ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): రైతులకు రుణమాఫీ చేయడానికి, రైతుభరోసా ఇవ్వడానికి, విపత్తుల వల్ల పంట నష్టపోయిన అభాగ్యులకు పరిహారం చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద చిల్లిగవ్వలేదు. కానీ, చేయని రుణమాఫీపై, ఇవ్వని రైతుభరోసాపై ఫ్లెక్సీలు కట్టి ప్రచారం చేసుకోవడానికి మాత్రం రేవంత్‌రెడ్డి సర్కారు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నది. రూ.28 కోట్లతో ఊరూరా ఫ్లెక్సీలు కట్టించి రుణమాఫీ, రైతుభరోసాపై ఆర్భాటంగా ప్రచారం చేయిస్తున్నది. రైతులు ఏమైపోయినా, వారు ఎంత దీనస్థితిలో ఉన్నా తమకు మాత్రం ప్రచారమే ముఖ్యమన్నట్టు › 7వ పేజీలో

### 'ఉపాధి'కి గండి



- 6.5 కోట్ల పనిదినాలే మంజూరు
- నిరుడు కంటే 1.5 కోట్ల తగ్గింపు
- ఉపాధి పని దినాలు పెంచాలని కేంద్రానికి లేఖ రాయనున్న రాష్ట్రం
- రాష్ట్రానికి రూ.2,700 కోట్ల నిధులు
- వేతనాలకు రూ.1,625 కోట్లు..
- ఎంసీ కింద రూ.1,083 కోట్లు

› 9

### సీసీఈ ఉన్నట్టా? లేనట్టా?

- ఒక్క పదోతరగతికే గ్రేడింగ్ విధానం రద్దు
- 1 నుంచి 9 తరగతులపై స్పష్టతేదీ?
- సమీపిస్తున్న కొత్త విద్యాసంవత్సరం
- సాగదీతలతో కాలం వెళ్లదీస్తున్న విద్యాశాఖ
- ప్రతిపాదనలు పంపించినా స్పందించని ప్రభుత్వం

› 9